## ఫ్యూచర్ సిటీకి మెట్రో రైల్

# డీపీఆర్‌లు రెడీ!

- హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడి
- ఇక విస్తరణ పనులకు మార్గం సుగమం
- ఇప్పటికే భూ సేకరణ దాదాపు పూర్తి
- సీఎం పరిశీలన అనంతరం ముందుకు

8



- హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడి
- ఇక విస్తరణ పనులకు మార్గం సుగమం
- ఇప్పటికే భూ సేకరణ దాదాపు పూర్తి
- సీఎం పరిశీలన అనంతరం ముందుకు

## ఫ్యూచర్ సిటీకి మెట్రో రైల్...

# డీపీఆర్‌లు రెడీ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు ''ఫ్యూచర్ సిటీ''కి మెట్రో రైల్ డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. బహుళజాతి సంస్థల పెట్టుబడులకు సంబంధించి దేశ, విదేశాల పారిశ్రామిక వేత్తల దృష్టి ఆకర్షించేలా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళిక చకచకా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో రైల్ విస్తరణ కోసం డీపీఆర్‌లు సిద్ధమయ్యాయన్న విషయాన్ని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి గురువారం రాత్రి స్వయంగా ప్రకటించారు. మేడ్చల్, శామీర్ పేట్, ఫ్యూచర్ సిటీ మెట్రో రైల్ డీపీఆర్‌ల రూపకల్పన విషయంలో మెట్రో రెండో దశ(బి)కి సంబంధించిన డీపీఆర్‌లు పూర్తి స్థాయిలో తయారయ్యాయని, వీటిని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఈ నెల 8న ఆమోదించిందని స్పష్టం చేశారు. ఈ డీపీఆర్‌లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. 18 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ కారిడార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు జేబీఎస్‌ను ఒక అంతర్జాతీయ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు డీపీఆర్‌లో పలు అంశాలను పొందుపరిచామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రు.19,579 కోట్ల అంచనా వ్యయంతో 86.1 కి.మీ పొడవు గల జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్-శామీర్ పేట్, ఎయిర్ పోర్ట్ ఫ్యూచర్ సిటీ మెట్రో ఫేజ్-2(బి) కారిడార్ల ప్రతిపాదనలతో డీపీఆర్ లను పూర్తి చేయడం జరిగిందన్నారు.

జేబీఎస్-మేడ్చల్ 24.5 కి.మీ, 18 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌గా ఉంటుందన్నారు.

అలాగే జేబీఎస్-శామీర్‌పేట్ 22 కి.మీ కారిడార్ 14 స్టేషన్లతో నిర్మాణం అవుతుందని చెప్పారు. ఈ మార్గం 20.35 కి. మీ ఎలివేటెడ్ గాను, 1.65 కిలోమీటర్లు భూగర్భ మార్గం గాను ఉంటుందన్నారు. హకీంపేట విమానాశ్రయం సమీపంలో ఈ భూగర్భ మార్గం ఉంటుందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ఎయిర్ పోర్ట్ నుండి 1.5 కి.మీ భూగర్భ మార్గం ఆర్జీఐఏ-ఫ్యూచర్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) 39.6 కిలోమీటర్లుండగా దీనిలో ఎయిర్ పోర్ట్ నుండి 1.5 కి.మీ భూగర్భ మార్గం గానుబీ 21 కి. మీ ఎలివేటెడ్ గాను, 17 కి.మీలు ఎట్ గ్రేడ్ గాను ఉంటుందన్నారు. ఇది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి పెద్ద గోల్కొండ, రావిర్యాల్ మీదుగా స్కిల్స్ యూనివర్సిటీ వరకు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ఇతర రాష్ట్రాలలో మెట్రో రైల్ నిర్మాణ అంచనాలు, హైదరాబాద్ లో ట్రాఫిక్ అవసరాలను ద ష్టిలో పెట్టుకొని రెండవ దశ (బి) డీపీఆర్ లను సమగ్రంగా రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డీపీఆర్ లను ఆమోదించి, కేంద్రానికి సమర్పించాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.